మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 17 జూలై 2024 పేజీలు 8

# కేఎల్ఐ కాల్వల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** వ్యవసాయ సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం డి7డి 8డి 9 కాలువల మరమ్మతులను వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం కాలువల పనులను పరిశీలించి వనపర్తి డిజి మధుసూదన్ రావు తో మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేయడం జరుగుతున్నందున ఎలాంటి సాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి నూతన భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** కోయిలకొండలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కల్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు ప్రభుత్వ కళాశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఇబ్రహీంనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మదుగు వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మొహరం ఉత్సవాలలో భాగంగా ఖిలాపై ప్రతిష్టించిన బిబి ఫాతిమా పీరును ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, పెరికివీడు సత్యపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహేందర్ నాయక్, పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రవి నాయక్, నాయకులు పిట్ల శేఖర్, గౌస్, ఎం రామస్వామి, ఎం రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలు

- నచ్చని చోటుకు గ్రామ పంచాయితీ కార్యదర్శులు
- అర్జి పెట్టుకున్న వారి పేర్లు బ్లాక్‌లిస్టులో
- ఎమ్మెల్యేల కనుసన్నల్లో బదిలీల ప్రక్రియ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల భాగంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి బదిలీలలో పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. గ్రామ పంచాయితి కార్యదర్శిగా పనిచేస్తున్న వారు బదిలిలో భాగంగా అప్షన్‌గా అర్జి పెట్టుకున్న స్థానాలను బ్లాక్‌లిస్టులో పెట్టి అధికారులు కార్యదర్శులను ఉద్దేశ్యపూర్వకంగా నచ్చని చోటుకు బదిలీ చేయించే పనుల్లో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మితిమీరి జోక్యం చేసుకోవడం వల్ల పంచాయితి కార్యదర్శులలో బదిలిలలో నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టం వచ్చి నట్లు పోస్టింగ్‌లు ఇస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది డబ్బులు ఇచ్చి మరీ నచ్చిన ప్రాంతానికి కోరుకొని బది లీలు చేయంచుకున్నట్లు సమాచారం. అధికార పార్టీ ఎమ్మెల్యేల జోక్యంతో కొన్ని ముఖ్యమైన ప్రాంతల పోస్టులను బ్లాక్ చేయించి నచ్చిన వారికి పై విధంగా సమాధానం ఇస్తున్నట్లు మిగతా 2లో

# చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే లక్ష్యం

## ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడికాలువకు నీటిని వదిలిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడికాలువకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మ తల్లికి పూజలు నిర్వహించి నీటిని విడుదల చేయడం జరిగినది. ర్యాలంపాడు రిజర్వాయర్ నీళ్లు విడుదల చేసే ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందించే చేశారు. రైతులు సమన్వయంతో నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలి అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వ్యవసాయానికి అన్నివిధాలుగా అండగా ఉంతుందన్నారు. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమాయ్యారని, కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన సమయంలో నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ఎగువ భాగంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఐదారు రోజుల్లో జూరాల ప్రాజెక్టు మిగతా 2లో



# నేడే వనపర్తి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## - హాజరు కానున్న మంత్రులు తుమ్మల, జూపల్లి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోజర్ల కొత్తకాపు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని, అనంతరం 10:30 నుంచి 11 గంటల వరకు పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే మేఘారెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.








## అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తుంది. స్వయంగా జిల్లా పంచాయితి కార్యదర్శి భాగస్వామ్యమై ఒక్కక్క సెక్రెటరిని రూంలోకి పిలిపించుకొని నువ్వు పెట్టుకున్న గ్రామం బ్లాక్‌లిస్ట్‌లో ఉంది. ఎమ్మెల్యే కలెక్టర్‌కు నోట్‌ప్యాడ్ ఇచ్చారు. నువ్వు ఆ గ్రామాన్ని తీసుకున్నా కూడా నీకే ప్రమాదం అని డిపిఓ హెచ్చరించడం కొసమెరుపు. ఒకవేళ ఎమ్మెల్యేను కాదని పోస్టింగ్ తీసుకుంటే నీకే ప్రమాదం అని సంబంధింత అధికారులు హెచ్చరించడం విశేషం.

## చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



పూర్తిస్థాయిలో నిండుకుంటుందని, తనంతరం రిజర్వాయర్లు నింపుతామని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్ విజయ్, భీమ్ రెడ్డి ప్రభాకర్ గౌడ్, డి.వై రామన్న, ఆనంద్ గౌడ, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి విజయ్ రెడ్డి, నాగన్న, రంగస్వామి ,కురుమన్న , రాఘవేంద్ర రెడ్డి, శ్రీరాములు, ఆనంద్ రెడ్డి, ఆలీ సురేష్, గోవిందు, ధర్మ నాయుడు, సవారన్న పురుషోత్తం రెడ్డి సంతోష్, పూడూరు చిన్నయ్య, రాజు, రైముద్దీన్, నీటి పారుదల శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు తనిఖీ చేసిన కమిషనర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తనిఖీ చేశారు. వంటగదిని, పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వర్కర్లకు సూచించారు. విద్యార్థులు వాడే నీటిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు, పరిసరాలలో పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు, దోమలు, ఈగలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు, శానిటేషన్ పరమైన సమస్యలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదిస్తే వసతి గృహాల పరిశుభ్రత కోసం సహకారం అందిస్తామన్నారు. కమిషనర్ వెంట పారిశుద్ధ్య జవాన్లు ఉన్నారు.

## తైక్వాండో పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపికైన అన్నా చెల్లెలు

### - గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులతో మాస్టర్ బుద్ధారం రవికుమార్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని యాదవ కమిటీ హాల్లో జరిగిన తైక్వాండో జిల్లా స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన అన్నా చెల్లెలు బాలుర విభాగంలో బుద్ధారం లోకనాథ్, బాలికల విభాగంలో బుద్ధారం యశస్వి ఎంపికయ్యారు. ఈనెల 19, 20, 21 తేదీలలో మంచిర్యాల జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభను కనబరిచి వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సొంట శివలీల బ్లాక్ బెల్ట్ బీఎంఆర్‌కె తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ బుద్ధారం మురహరి, మాస్టర్ బుద్ధారం రవికుమార్ లు విద్యార్థులను అభినందించారు.

# నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

**- 35 కొత్త బస్సుల మంజూరుకి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రతిపాదనలు అందించిన ఎమ్మెల్యే**

**- సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి**

**- వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చొరవతో తీరనున్న నియోజకవర్గ పల్లె ప్రజల రవాణా కష్టాలు**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల రవాణా కష్టాలను, విద్యార్థుల ఇబ్బందులను, మహిళల అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సును నడపాలన్న సంకల్పంతో ఆర్టీసీ బస్సులు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సిటీ బస్ ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి నర్సింగయ్య పల్లి వరకు, రాజనగరం నుంచి వనపర్తి బస్టాండ్, రాజపేట, నాగవరం, అంబేద్కర్ చౌరస్తా (పానుగల్ చౌరస్తా) మెట్టుపల్లి, వనపర్తి జిల్లా కేంద్రం నుంచి దత్తాయిపల్లి, చందాపూర్, కందిరీగ తండా, నాగమ్మ తండా కాశీంనగర్,జయన్న తిరుమలాపూర్, మున్ననూర్, అప్పాయి పల్లి, గుంత తండా, కీరియతాండ, వనపర్తి జిల్లా కేంద్రం నుంచి పెద్దగూడెం , కడుకుంట్ల, మెంటేపల్లి, వనపర్తి, వనపర్తి జిల్లా కేంద్రం నుంచి పెద్దమందడి , జగత్పల్లి మణిగిల్ల, పెద్దమందడి, అల్వాల, మంగంపల్లి, సోలిపురం, చిన్న మందడి, ముందర తండా, పామిరెడ్డిపల్లి , బలిజపల్లి ,అంకుర్ ,వెంకటాపురం, చిట్యాల, వనపర్తి, కొత్తకోట చిలకటోన్ పల్లి,కన్మనూర్ బలిదుపల్లి, వెల్టూర్, గట్ల ఖానాపురం, మంగంపల్లి, అమ్మపల్లి, మద్దిగట్ల మోజర్ల ,కొత్తకోట, ఖిల్లా గణపురం మండల కేంద్రం నుంచి మల్కాపురం, మానాజీపేట, ఉప్పరపల్లి, డీకే తాండ, షాపూర్, ఘనపురం, పర్వతాపూర్, కమలుద్దిన్పూర్, వెంకటాంపల్లి, తిరుమలయ్య పల్లి, అల్లమాయపల్లి, మల్కు మియాన్ పల్లి, అప్పారెడ్డిపల్లి, మామిడిమాడ, వెనికి తాండ, సల్కెలాపూర్, వెల్కిచర్ల గ్రామాలకు , గోపాల్పేట మండల కేంద్రం నుంచి గోపాల్పేట పోలికే పహాడ్, తూడుకుర్తి ,తలుపునూర్, రేవల్లి ,కేశంపేట, తండా, పాత తాండ కొత్త తండా, చాకలి పల్లి, ఏదుట్ల, గోపాల్పేట గ్రామాలకు, గోపాల్పేట మండల కేంద్రం నుంచి గోపాల్పేట, ఏదుట్ల, కేశంపేట, చెన్నారం, గొల్లపల్లి,చీర్కపల్లి,గాంధీనగర్, ఏదుల ,అనంతపూర్, గోపాల్పేట, వనపర్తి జిల్లా కేంద్రం నుంచి అప్పయ్యపల్లి, మున్ననూరు, జయన్న తిరుమలాపూర్, రేమద్దుల కు షటిల్ బస్ ఏర్పాటు, పెబ్బేర్ మండల కేంద్రం నుంచి తోమాలపల్లి, శాఖాపూర్ ,రామమ్మపేట, రాంపురం, పెబ్బేరు, పెబ్బేరు మండల కేంద్రం నుంచి కంచిరావుపల్లి, తండా, కంబల్లాపురం శ్రీరంగాపురం,పెబ్బేరు పెబ్బేరు మండల కేంద్రం నుంచి రంగాపురం, జనంపల్లి ,మునగమానుదిన్నె, పెంచికలపాడు, ఈర్లదిన్నె, బూడిదపాడు, పాత సుగురు, కొత్త సుగురు, భూనాదిపురం, రంగాపురం, పెబ్బేరు, పెబ్బేరు మండల కేంద్రం నుంచి కిష్టారెడ్డిపేట ( చెలిమిళ్ళ) ,వెంకటాపురం, పాత పల్లి ,అయ్యవారిపల్లి,గుమ్మడం, తాండ, యాపర్ల ,పెబ్బేర్, వనపర్తి జిల్లా కేంద్రం నుంచి నాగర్ కర్నూల్ వయా చాకల్ పల్లి, వనపర్తి నియోజకవర్గ ప్రజల అవసరార్థం వివిధ పుణ్యక్షేత్రాల సందర్శనార్థమై వనపర్తి జిల్లా కేంద్రం నుంచి యాదగిరిగుట్ట భద్రాచలం , వేములవాడ , తిరుపతి, శ్రీశైలం, మంత్రాలయం, పుట్టపర్తి, అరుణాచలం పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు , వనపర్తి జిల్లా కేంద్రం నుంచి కర్నూల్, బెంగళూరు, విజయవాడ ,నెల్లూరు, చెన్నై , పూణే ,ముంబై ప్రధాన నగరాలకు రవాణా సౌకర్యం కోసం బస్సులను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సులు నడవాలన్నా సంకల్పంతో ప్రత్యేకమైన రోడ్లను రూపొందించి ఆ రూట్లల్లో బస్సులు నడిపేందుకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి ప్రతిపాదనలు అందజేయడంతో నియోజకవర్గ ప్రజల ఇబ్బందుల పరిష్కారంపై ఆయనకున్న నిబద్ధతను చాటుకున్నారు.

## విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**బిజినపల్లి మేజర్ న్యూస్:** విద్యుత్ మరియు త్రాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అధికారులను ఆదేశించారు మంగళవారం మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు గత కొంతకాలంగా మంగనూరు గ్రామ ప్రజలు విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యుత్ అధికారులు డి ఈ ఏఈ లను పిలిచి నాలుగు రోజులలో విద్యుత్తు సమస్యలను పూర్తిస్థాయిలో నివారించాలని ఆదేశించారు మరోసారి విద్యుత్ సమస్యలు తలెత్తితే చర్యలు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా ఎమ్మెల్యే సొంత నిధులతో మంగనూరు గ్రామ ప్రజల తాగునీటి సమస్యను తీర్చేందుకు తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో మిషన్ భగీరథ పైప్ లైన్ అమర్చడం జరిగిందని త్వరగా నీటి సమస్యను తీర్చాలని మిషన్ భగీరథ అధికారులకు ఆదేశించారు అనంతరం గ్రామంలోని పలువురు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకటస్వామి జాలం నాగయ్య బాబు తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం : మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మృతుని కుటుంబానికి అండగా ఉంటామని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న ఆయన మృతుని నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు, ఆయన వెంట మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, నాయకులు చిన్న, రామరాజు, కరణ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్, శ్రీశైలం, పరశురాములు తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

### - జగత్‌పల్లిలో బోయ తిరుపతయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** జగత్ పల్లి గ్రామానికి చెందిన తోకలీ తిరుపతయ్య ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురై సోమవారం రాత్రి మృతి చెందాడు పేదరికంలో ఉన్న తిరుపతయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవ్వ గట్టు యాదవ్ పెద్దమందడి మండల సమన్యాయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి, అంత్యక్రియలు ఖర్చుల నిమిత్తం, అక్షరాల 5000 రూపాయలను, చెవ్వ గట్టు యాదవ్ ద్వారా పంపగా జగత్పల్లీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని భార్య తోకలి చిట్టెమ్మ కు అందశారు ఎమ్మెల్యే మెగా రెడ్డి కి మృతుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంట్ల రవీందర్ యాదవ్. బి పర్వతాలు కావలి వెంకట రాములు హరిజన్ చంద్రయ్య కావలి విష్ణు శేషు యాదవ్ గుమ్మడం చంద్రయ్య కావలి బాలస్వామి నగిరి వెంకటయ్య హరిజన్ రాజు తదితరులు ఉన్నారు

# పచ్చి రొట్ట పంట సాగుతో భూమి సారం బాగు

## - మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** పచ్చి రొట్ట పంట సాగుతో భూమి సారం బాగవు తుందని మండల వ్యవసాయ అధికా రి నాగార్జు న రెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లింగాల గ్రామ శివారులో పచ్చి రొట్ట ఎరువుల పంటలైన జీలుగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వానాకాలం లో ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయం సాగుకు ప్రోత్సహించడం కోసం 60 శాతం రాయితీలో జీలుగ విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. పచ్చి రొట్ట జీలుగా పైరు సాగు చేయడం వలన చౌడు నేలల నుపునరుద్ధరించుకొని, ఆ నేలల ఉత్పాదకతను పెంచుకోవచ్చు అన్నారు. జీలుగా పైరు వలన నేల భౌతిక స్థితిమెరుగుపడి నేలకు నీటిని, పోషకాలను నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు. పచ్చిరొట్ట జీలుగు విత్తనాలను తొలకరి జల్లులకు పొలంలో విత్తుకొని 50 శాతం పూత దశలో భూమిలో కలియదున్నాలని సూచించారు. ఆ సమయంలో పొలంలో ఎకరానికి 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లితే త్వరగా కుళ్లిపోయి ఎరువుగా మారుతుంది. జీలుగ పంట చౌడు భూములు, వరి పండించే భూములకు బాగా అనుకూలమని తెలిపారు. ఎకరానికి 12 నుంచి 15 కిలోల జీలుగా విత్తడం వలన 8 నుంచి 10 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది. అంతేకాకుండా ఒక టన్ను పచ్చిరొట్ట ఎరువులో ఆరు కిలోల నత్రజని, ఒకటి నుండి ఒకటిన్నర కిలోల బాస్వరం, పొటాషియం భూమిలో స్థిరీకరించ బడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు లక్ష్యం



**కొల్లాపూర్ మేజర్ న్యూస్:** నేడు కొల్లాపూర్ పట్టణంలోని 6వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు వార్డులో ప్రతి గల్లీ గల్లీకి తిరుగుతూ వర్షాకాలంలో ఇనుప స్తంభాల నుండి షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉంది కావున అట్టి ఇనుప స్తంభాలను తొలగించి సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేయగలరు. విద్యుత్ బల్బులు 24 గంటలు వెలుగుతూ ఉన్నాయి కావున ఇట్టి స్తంభాలకు థర్డ్ వైర్ ఏర్పాటు చేయగలరు.సబ్ జైల్ కోట్ట దగ్గర ఉన్న ట్రాన్స్ఫారానికి ఆన్ ఆఫ్ స్విచ్ ఏర్పాటు చేయాలి.వార్డు నందు శానిటేషన్ పనులను పర్యవేక్షించడం జరిగినది. ఈదమ్మ బావి దగ్గర నూతనంగా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం ఇట్టి ట్రాన్స్ఫారా నికి త్రీఫేస్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈదమ్మ దేవాలయం దగ్గరికి త్రీఫేస్ లైన్ గుడి పరిసర ప్రాంతంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగు తుంది ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ, సిబ్బంది, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ మన్యం, వార్డు ఆఫీసర్ కోటేశ్వరి , భగవాన్, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో వైద్యానికి పెద్దపీట

## - మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ హయాంలో నే వైద్యానికి పెద్దపీట అని మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో ఊర్కొండ మండలం బొమ్మరాజు పల్లి మాజీ సర్పంచ్ పెంటయ్యకు జడ్చర్ల క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎం సహాయ నిధి ద్వారా రూ. 58,500/- చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వైద్యం, విద్య అందించాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. పేద ప్రజలకు వైద్యం అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలిపారు. అదే విధంగా విద్యను సైతం ఉచితంగా అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. లోహిత్ రెడ్డి, మద్ల యాదగిరి, వెంకటయ్య, గోవిందు జగిలి తదితరులు ఉన్నారు.

# విద్యుత్ నియంత్రికకు కంచెగా ముళ్ల కంప పెట్టిన పంచాయతీ కార్మికులు





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో ఉన్న విద్యుత్ నియంత్రిక చుట్టూ రక్షణ కంచె గా చుట్టూ ముళ్ళ కంప కంచెను ఏర్పాటు చేశారు. గ్రామం నుండి మండల కేంద్రం రేవల్లికి వెళు రహదారి లో గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్నటువంటి గ్రామానికి సంబంధించిన విద్యుత్ నియంత్రికల వద్ద వాటి చుట్టూ మంగళవారం నాగపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమా ఆదేశాల మేరకు గ్రామపంచా యతీ సఫాయి కార్మికులు ముళ్ళకంప పబ్బులను అడ్డుగా పాతడం జరిగింది. ఇది చూసిన గ్రామస్తులు నివ్వేరా పోయారు.అ పనిని చూసి నవ్వి పొదురు అని గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అసలే వర్షాకాలం ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వియాంత్రిక వద్ద విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది, అటువంటి ప్రాంతంలో శాశ్వత పరిస్కారం చూపకుండా తాత్కాలిక పనులు చేయడం ఏమిటని, వర్షం పడే సమయంలో ఇదురు గాలులా వల్ల విద్యుత్ తీగలు తగిలి తడిసిన కట్టెలకు,మూళ్ళ కంప పబ్బుల కు విద్యుత్ ప్రవహించే అవకాశం ఉంటుంది అటువంటి సందర్భంలో ప్రతి రోజు అ ప్రాంతంలో నుంచి వివిధ పనులపై వేళ్ళు గ్రామస్థులు గాని, పశువులు గాని, ఇతరా జంతువులకు విద్యుత్ షాక్ కొట్టె ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. గ్రామంలో ఉన్న జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాల కు వెళ్లే విద్యార్థులు నిత్యం అ మార్గం నుండే వెళ్ళాలి.వారికీ ఏదైనా ప్రమదం జరిగితే ఎవరిది బాధ్యత, గ్రామ పంచాయతీ అధికారులది, విద్యుత్ అధికారూలదా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తూన్నారు. ఈ విషయమై సంబంధిత విద్యుత్ ఏ ఈ శ్రీశైలం ను సూర్య పత్రిక విలేకరి సంప్రదించగా అయన ఈ విధంగా తెలిపారు , గ్రామ పరిధిలో గ్రామానికి సంబంధించిన విద్యుత్ నియంత్రికాల వద్ద రక్షణ చర్యలు విద్యుత్ అధికారుల పరిధిలో ఉండవని, అవి ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో ఉంటాయని, వాటిని సంబంధిత గ్రామ సర్పంచ్ కానీ, గ్రామ పంచాయతీ కార్యాలయం వారు నియంత్రికాల వద్ద జాగ్రత్త కు తగు రక్షణ చర్యలు తీసుకోని కంచె ఏర్పాటు చరసుకోవలసి ఉంటుంది అని చెప్పారు.నాగపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమా ను సంప్రదించగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ ల పదవి కాలం ముగిసినప్పటి నుంచి గ్రామ పంచాయతీ వారి వద్ద తగు నిధులు లేవని, ప్రస్తుతం గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనా నడుస్తున్నదని, గ్రామ పంచాయతీ పరిధిలో కొన్ని పనులకు తమ స్వంతా డబ్బులు ఖర్చు పెట్టమని, అవి బిల్లులు రాక తమకు అప్పులు అవుతున్నవి అని తెలిపింది. కావున అందుకు పంచాయతీ వద్ద నిధులు లేనందున నియంత్రిక వద్ద తాత్కాలిక రక్షణ చర్య కింద మూళ్ళ కంప కంచె ఏర్పాటు చేసి నట్టు చెప్పింది.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తు పునాది అంగన్వాడి

## - అంగన్వాడీలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య - ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి





**లింగాల, మేజర్ న్యూస్:** చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకమని పాఠశాలలో చేరేనాటికీ అక్షరాలు,అంకెలు నేర్పి ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్య క్రమంలో భాగంగా అంబటిపల్లిలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడి కేంద్రాలలో కొత్త పాఠ్య ప్రణాళికల ద్వారా పిల్లలకు శారీరక ఎదుగుదల మానసిక వికాసానికి దోహదపడే పదేవిధంగా ఆట పాటల ద్వారా సులభతరంగా విద్య నేర్పబడుతుందని తెలిపారు. ఈ నెల 19 వరకు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా తల్లులకు అంగన్వాడి సేవలపై అవగాహన కల్పించి 3 నుండి 5 వరకు మధ్య వయసు గల పిల్లల పేర్లను నమోదు చేసుకుని, 20వ తేదీన అంగన్వాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శాంతమ్మ, అంజలి హెల్పర్లు మంజుల, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయిన యువకుడిని బెంగాల్ రాష్ట్రం నుంచి రప్పించిన ఎమ్మెల్యే

## - జీవితాంతం ఎమ్మెల్యే రుణం తీర్చుకోలేము యువకుడి తండ్రి రాములు



ధరూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చెన్నరెడ్డి పల్లి గ్రామానికి చెందిన యువకుడు మతిస్థిమితం లేక గత కొంతకాలంగా కనిపించకుండా పోయాడు.తోడు ఉండాల్సిన కన్న కొడుకు మతిస్థిమితం కోల్పోయి గ్రామం ,జిల్లా ,రాష్ట్రం దాటి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని మాల్దా జిల్లా లో రోడ్ లపై బంగ్లాదేశ్ దేశ సరిహద్దు లో అనాయమకుడు గా తిరుగుతున్న జోగులంబ గద్వాల జిల్లా వాసి గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తిమ్మప్ప (26)ను అక్కడ ఉన్న స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకుడు తార శంకర్ చేరదీసాడు. వివరాలకు వెళితే గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాములు కుటుంబానికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు తిమ్మప్ప రెండు సంవత్సరాల కింద మతిస్థిమితం కోల్పోయి ఎటు వెళ్లాడో తెలియక తల్లి దండ్రులు వెతికిన ప్రాంతం లేదు. కన్న కొడుకు తప్పి పోవడం తో వారికి మనోవేదన తీరనిది. చెట్టంత కొడుకు తప్పిపోవడం తో కొడుకు ఆచూకి కోసం తల్లి దండ్రుల మొక్కని దేవుళ్ళు లేరు. కానీ చివరకు వారి మొక్కులు ఫలించాయి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని మాల్దా జిల్లాలో స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు తార శంకర్ సమక్షం లో తమ బిడ్డ క్షేమంగా వున్నదని తెలియడం తో తల్లిదండ్రుల భారం తీరింది. స్వచ్ఛంద నిర్వాహకులు తిమ్మప్ప ను చేరదీసి రెండు నెలలు ఆయన యోగ క్షేమాలు చూసుకున్నారు. తిమ్మప్పను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుకు వివరాలు అడిగితే కేవలం ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి పేరు మాత్రమే చెప్పారని అంతర్జాలం లో కృష్ణ మోహన్ రెడ్డి వివరాలు సేకరించి ఎమ్మెల్యే కు ఫోన్ చేసి మాట్లాడడం జరిగిందని తార శంకర్ మీడియా ముందు తెలిపారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి తల్లిదండ్రులకు సమాచారం అందించి సొంత ఖర్చులతో బెంగాల్ రాష్ట్రం నుండి హైదరాబాద్ కు విమానంలో మతిస్థిమితం కోల్పోయిన తిమ్మప్ప తో పాటు స్వచ్ఛంద సంస్థ నిర్వహకులను కూడా రప్పించి వారి సమక్షం లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తల్లిదండ్రులకు తిమ్మప్పను అప్పగించడం జరిగింది. తిరిగి రాదు అనుకున్న కన్న కొడుకు కళ్ళ ముందు తమ చెంతకు చేరడంతో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కి జీవితాంతం రుణ పడి ఉంటామని తండ్రి రాములు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతిస్థిమితం కోల్పోయిన తిమ్మప్ప కు మెరుగైన వైద్యం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వహుడు తార శంకర్ ను ఎమ్మెల్యే సన్మానించారు.

## గట్టుమీనయ్య పీర్లను దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** మొహరం పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట గట్టుమీనయ్య స్వామిని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల శారద అశోక్ దంపతులు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నందిమల్ల అశోక్ మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం అమరులైన ఇమామ్ హుస్సేన్ సోదరుల త్యాగాల ఫలితమే పీర్లపండుగ అని గట్టుమీణయ్య పీర్లు మహిమాన్వితమైన పీర్లు అని ఆయన అన్నారు. హిందూ ముస్లింలు సోదరభావంతో కలసిమెలసి పీర్లపండుగ జరుపుకుని ఐక్యమత్యాన్ని చాటుతారని అన్నారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పీర్లు నిలిపే ప్రాంతాన్ని అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యాలు కలిపించే విధంగా చర్యలు తీసుకోని మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. పీర్లను దర్శించుకున్న బిఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట పై వెలసిన పీర్లు గట్టు మీనయ్య స్వామిని మంగళవారం బిఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా వన మహొత్సవం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడ్ గ్రామం లో వన మహొత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని, చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని కాపాడుతాయని, చెట్లను పెంచి పర్యావరణం కాపాడాలని, చెట్లే ప్రగతికి మెట్లు భావితరాల మనుగడకు మొక్కలు నాటి వాటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరు స్వీకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహులు, మాణిక్య రెడ్డి, ధరూర్ మండల యువ నాయకుడు పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ లు అంపన్న, తిమ్మప్ప, నాయకులు, రంగా రెడ్డి, రాముడు, నర్సింహులు,ఫీల్డ్ ఆసిస్టెంట్ బాలు,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## వన మహొత్సవం



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో మంగళవారం వన మహొత్సవ కార్యక్రమం సందర్భంగా రహదారికి ఇరువైపులా ఎంపీడీవో జానయ్య మొక్కలు నాటారు.నాటిన మొక్కలకు నీళ్ళు పోసీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. మొక్కలే మహా వృక్షాలుగా మారి మానవ మనుగడకు దోహదపడుతాయని తెలిపారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి చివరి దశకు పనులు చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, పంచాయతీ కార్యదర్శి రవికుమార్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొన్నూరులో కొలువుదీరిన పీర్లు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మొహరం పండుగ పురస్కరించుకుని మండల పరిధిలోని కొన్నూరు గ్రామం లో మంగళవారం మజీద్ దగ్గర పీర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మజీద్ దగ్గర గ్రామస్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు బస్ సౌకర్యం కల్పించాలి : బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులంబ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ మంజులకు బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు బస్సులు రాక ప్రజలు మరియు విద్యార్థినిలు చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు ముఖ్యంగా విద్యార్థులు ఆటోలలో పాఠశాలలకు వెళ్తున్నారు. ఈ ప్రయాణం సురక్షితం కాదు కావున మీరు ఈ విషయాలన్నింటిని పరిగణలలోకి తీసుకొని బస్‌లు గ్రామీలు ప్రాంతాలకు బస్సులు ,మరియు బస్టాండ్ ఆవరణలో సి. సి రోడ్డు, ముఖ్యంగా అయిజ పట్టణంలో మిని బస్ డిపో,విద్యార్థిలకు బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేసి, బస్ కేఎంపిఎల్ పెంచి డీజిల్ ఖర్చులు తగ్గించాలని కోరు కుంటున్నాము. బస్ సౌకార్యం లేని పలు మండలాలూ అయిజ,గట్టు ,రాజోలి, ఉండవెల్లి, ఇటిక్యాల,అల్లంపూర్ మండలం గ్రామలలో బస్సులు నిలపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు రజక నర్సింలు, డబ్బులేటి నరసింహులు, అల్లంపూర్ ఈశ్వర్,ఓంకార్,కోట్ల వీరేష్, అశోక్ రెడ్డి, గీత రెడ్డి, ,లక్ష్మన్ గౌడ్ ,మండల అధ్యక్షుడు జగదీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నుంచి నష్టపోకుండా చర్యలు చేపట్టాలి – సిపిఐ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ప్రజలు భారీ వర్షాలకు నష్టపోకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ, సిపిఐ అనుబంధ ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సిపిఐ ఆఫీస్ లో సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదు రోజులపాటు భారీ, అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పలు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, కె ఎల్ ఐ, భీమా, జూరాల కాలువలు దెబ్బతినకుండా కాపాడాలని అన్నారు. మిషన్ భగీరథలో పనులు నాణ్యవంతంగా జరగలేదన్నారు. పానగల్ మండలం కేతేపల్లి లో 100 ఎకరాల ఆయకట్టు గల గుండ్ల చెరువు తూములు సరిగా లేవన్నారు. చెరువు, కుంటల కట్టలు, పంట, పాటు కాలువలు వెంటనే మరమ్మత్తు చేయాలన్నారు. ప్రాజెక్టుల కాలువల్లో జమ్ము, మట్టి పేరుకుపోయిందని, కాల్వల గట్లు దెబ్బతిన్నాయని, నీరు వదిలితే తెగిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షపు నీరు ప్రతి చుక్కను ఒడిసిపట్టి తాగు నీటికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలామంది పేదలు ఇల్లు కట్టుకుని స్తోమత లేక శిథిలమైన ఇళ్లలోనే నివాసం ఉంటున్నారని, సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లుఇచ్చి నీడ కల్పించాలన్నారు. వర్షాలకు పలు రకాల జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వాటర్ క్లోరినేషన్, తాగునీటి పైపుల లీకేజీల మరమ్మత్తు చేయాలన్నారు.ఈ సమావేశంలో సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఎప్పటికప్పుడు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తిచేసి అందుకు సంబంధించిన రిపోర్టును హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు అప్డేట్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ ఆదేశంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రామచంద్ర రావు, డాక్టర్ మంజుల, డాక్టర్ పరిమళ, డాక్టర్ వంశీకృష్ణ వారి పరిధిలోని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మాత శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిక వ్యాధులు, సీజనల్ వ్యాధులు, టీబి, హెచ్ ఎమ్ ఐ ఎస్ గురించి అందరూ వైద్యాధికారులతో, సూపర్వైజర్లతో, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో పాటు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా డేటా మేనేజర్లు వెంకటేశ్వర రెడ్డి, గిరిజ, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్ కొంద, మహేశ్వరాచారి, నర్సింగరావు, జాల చంద్రయ్య పాల్గొన్నారు.

## ఈనెల 19న చలో ఐసిడిఎస్ కమిషనరేట్ ముట్టడి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19న చలో ఐసిడిఎస్ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు మాసమ్మ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా సిడిపిఓ వెంకటమ్మకు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా మాసమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, అదేవిధంగా సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జీవో నెంబర్ 14న రద్దు చేయాలన్నారు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు 1 లక్ష రూపాయలు ఇవ్వాలని ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలన్నారు, అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు 25 రోజులు సమ్మె చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి జయమ్మ, ఉపాధ్యక్షురాలు శోభ, కమిటీ సభ్యులు అలివేల ,కవిత, పార్వతమ్మ, జ్యోతి ,కళమ్మ, మీనా, అంజనమ్మ, అలివేల తదితరులు ఉన్నారు.

## సిఎం సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ ల సదస్సులో పాల్గొన్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్. ప్రజా పాలన, రైతు రుణ మాఫీ, ప్రభుత్వ పథకాల అమలు, ధరణి సమస్యలు, తదితర విషయాలపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారని, జిల్లాకు సంబంధించిన పూర్తి వివరాలను వివరించినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

# భక్తులను పరవశింపజేసే లొద్దిమల్లయ్య



- నల్లమల్ల అడవుల్లో మహిమాన్విత దివ్య శైవక్షేత్రం
- పులుల సంరక్షణ పేరిట అటవీశాఖ అధికారులు ఆంక్షలు, అనుమతులు నిరాకరణ
- ఏడాదిలో తొలి ఏకాదశి రోజున లింగ రూపంలో భక్తులకు దర్శనం

**దట్టమైన నల్లమల్ల అడవుల నడుమ లోయలలో, అద్భుత గుహలు, జలపాతాలు, ప్రకృతి సోయగాల మధ్య వెలసిన మహిమాన్విత దివ్య శైవక్షేత్రం లొద్ది మల్లయ్య ఆలయం నల్లమల్ల కీకారణ్యంలో చుట్టూ లింగాకార ఆకారంలో ఉండే లోయ, ఆ లోయలో వెలిసిన స్వామివారిని ఏటా తొలి ఏకాదశి రోజు మాత్రమే భక్తులకు దర్శించే అవకాశం ఉంటుంది. ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామం, ఆధ్యాత్మిక, ఆహ్లాద వాతావరణంలో కోట్ల సంవత్సరాల క్రితం వెలసిన లొద్ది మల్లయ్య స్వామి నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండల పరిధిలోని అభయారణ్యంలో ఒక వింత లోయలో లొద్ది మల్లయ్య స్వామి గుడి వెలిసింది.**

***– లింగాల, మేజర్ న్యూస్***

దట్టమైన నల్లమల్ల అటవీ ప్రాంతం, చుట్టూ లింగాకార ఆకారంలో ఉండే లోయ, ఈ వింత లోయను స్థానికులు లొద్ది అని గుండం అని వ్యవహరిస్తారు. ఈ ప్రాంతంలో వెలిసిన మల్లన్న స్వామి పేరు మీద లొద్ది మల్లయ్య గుడి అని పిలుస్తారు. స్వామి వారిని ఏటా తొలి ఏకాదశి రోజు మాత్రమే భక్తులకు దర్శించే అవకాశం ఉంటుంది. ఈ గిరి సముద్ర మట్టానికంటే 914 మీటర్ల ఎత్తున ఉండడంతో వాతా వరణం చల్లగా ఉంటుంది. లొద్ది మల్లయ్య ఆలయాన్ని దర్శించు కోవడానికి వేరు వేరు మార్గాలు ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్– శ్రీశైలం ప్రధాన రహదారి మార్గంలో మన్ననూర్ చెక్ పోస్టుకు పది కి.మీ. దూరంలో 65 కి.మీ. మైలురాయి కూడి వైపు నుండి వెళ్లాల్సిక ఉంటుంది. అక్కడి నుండి అమ్రాబాద్ కీకారాణ్యంలో లోయలో ట్రెక్కింగ్ ద్వారా నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్ళితే లొద్ది మల్లయ్య సరస్సు ముందు ఉన్న ఒక గుహ లోపల శివలింగం ఉంది. హైదరాబాద్ నుంచి 145 కిలో మీటర్లు, శ్రీశైలం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉన్నది.లొద్ది మల్లయ్య ఆలయానికి వెళ్లే అటవీ దారిలో ముందుగా ఒక పెద్ద లోయ వస్తుంది. అక్కడ నుంచి నడుచుకుంటూ వెళ్లాలి. ధారవాగు నుంచి తూర్పు వైపునకు మళ్లితే అద్భుతమైన విశాలమైన గుహ కనిపిస్తుంది. ఎత్తయిన గుట్ట నుంచి గొడుగు లాగా ఒక దరి పడమటి వైపునకు పొడుచు కొచ్చినట్లు ఉంటుంది. దాని లోపలికి వెళ్తే ఆలయం కనిపిస్తుంది. కొండల్లో కనిపించే వింతైన లోయను స్థానికులు లొద్ది అని పిలుస్తారు. కొందరు గుండం అని కూడా అంటారు. ఈ ప్రాంతంలోనే మల్లయ్య స్వామి వెలిశాడు.కాబట్టి లొద్ది మల్లయ్య గుడి అని పిలుస్తారు. ఈ ఆలయం మొత్తం గుహ లోనే ఉంటుంది. ఒకటి తర్వాత ఒకటి గుహలు వస్తుంటాయి. అంతా చీకటి ఉంటుంది. అలా ముందుకెళ్తే చిమ్మచీకట్ల మధ్యన వెలుగునిస్తూ శివలింగం కనిపిస్తుం ది. ఇదే ఈ ఆలయ విశిష్టత గా భక్తులు చెప్తుంటారు. ఆలయ ప్రాంగ ణంలో పెద్ద బండరాయిపై గుండం ఉంటుంది. గుండంలో స్నానం చేసి ఉత్తరం వైపు మళ్లితే స్వామి దర్శనం చేసుకోవచ్చు. మూడున్నర వందల కోట్ల సంవత్సరాల కింద జీవించిన తొలి సూక్ష్మజీవుల కాలం నాటి పురాతనమైన గుహగా ఈ లొద్దిని భావిస్తున్నారు.స్వామి వారికి సమీపంలో ఉన్న త్రిభుజాకారపు రాతి ముక్కనే దీనికి నిదర్శనంగా స్థానికులు అంటున్నారు.దాని మీద జీవావశేషాలను స్థానికులు బ్రహ్మరాత అంటారు. ఆదిమానవులు ఈ గుహల్లో తలదాచుకున్నారని కూడా అంటుంటారు. లొద్దికి తూర్పున కొన్ని కిలోమీటర్ల దూరంలో 5 కిలోమీటర్ల పొడవు, వెడల్పులతో నిర్మితమైన చంద్రగుప్తి పట్టణం శిథిలాలున్నాయి. ఇది మౌర్య చక్రవర్తి చంద్రగుప్తుని కాలానిదిగా స్థానికుల అభిప్రాయం. మరికొందరేమో రెండవ చంద్రగుప్తుని కాలానిదిగా పేర్కొంటున్నారు. పండితారాధ్య చరిత్ర, శ్రీపర్వత పురాణం వంటి ప్రాచీన గ్రంథాలలో వర్ణించినగుప్త మల్లి ఖార్జున క్షేత్రం ఇదేనని కొందరి అభిప్రాయం. ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరం లో ఉమామహేశ్వం ఆలయం, 30 కిలోమీటర్ల దూరంలో సలేశ్వరం క్షేత్రం ఉన్నాయి. క్రీ.శ. 1వ శతాబ్దం నాటికే కృష్ణాతీరం పొడవునా ఇటుకల తో నిర్మించిన శివాలయాలు వెలిశాయని, అందులో లొద్ది మల్లయ్య ఆలయం ప్రముఖ మైనదని భక్తులు చెప్తున్నారు. లొద్ది వైపు ప్రారంభమయ్యే దారి మధ్యలో కూడా ప్రాచీన ఇటుక నిర్మాణాలే ఉన్నాయి. సలేశ్వరం ఆలయం ముందరి గోడపై సర్వేశ్వరం అని రాసి ఉంది. కాబట్టి సర్వేశ్వర తీర్థంలో కలిపి పేర్కొన్న పుష్కరతీర్థం ఈ లొద్దిలోని గుండమే అని చెప్పవచ్చు. ఇక్కడ జలధారల కింద నిలబడి స్నానమాచరిస్తే పాపాలు తొలిగిపోయి, బుద్ధి సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. అద్భుత ప్రపంచం లాంటి లొద్దిమల్లయ్య ఉండే ప్రాంతానికి వెళ్లాలంటే తొలి ఏకాదశిన మాత్రమే అవకాశం ఉంది.మరో మార్గం బల్మూరు మండలంలోని బాణాల గ్రామం నుండి 12 కిలోమీటర్లు నడక ద్వారా లొద్ది మల్లయ్య చేరుకోవచ్చు.ఈ మార్గంలో మనకు మైసమ్మ విగ్రహాలు కూడా కనిపిస్తాయి. నడక మార్గం ద్వారా వచ్చే వారు మైసమ్మ కు కొబ్బరికాయ కొట్టి కొంత సేపు విశ్రాంతి తీసుకొని బయలు దేరుతారు.ఈ నడక మార్గంలో వచ్చే వారు 30 అడుగుల ఎత్తు ఉండే ఇనుప నిచ్చెన ఎక్కవలసి ఉంటుంది. ఇది కొంచెం కష్టమైన పనైనా ప్రకృతి ప్రేమికులు,సాహస యాత్రికులు, శివ భక్తుల దైవచింతనతో కూడిన ఓం నమశ్శివాయ పంచాక్షరి నినాదాలతో అడవి ప్రతిధ్వనిస్తుండగా వారికి పెద్ద సాహసంగా అనిపించదు. పుణ్యక్షేత్రాల్లో లొద్ది మల్లన్న ఆలయాన్ని పవిత్రంగా భావిస్తారు. కాబట్టి ప్రకృతి సౌందర్యం కలిగిన లొద్ది మల్లయ్య గుడికి ఏటేటా భక్తుల సంఖ్య వేళల్లో పెరుగుతూ పోతుంది. ఈ జాతరకు వెళ్లడం పెద్ద సాహసమే అయినా చాలామంది మల్లయ్య దర్శనానికి తరలి వెళ్లి దారిలో నల్లమల అందాలు, జలపాతాలు, అరుదైన వన్యప్రాణులు, లొద్దిలో మల్లయ్య స్వామిని చూసి పరవశించిపోతారు. అయితే ఏడాదికి కేవలం తొలి ఏకాదశి ఒకరోజు మాత్రమే లింగ రూపంలో భక్తులకు దర్శనమిచ్చే భాగ్యం కూడా





ఫారెస్ట్ అధికారులు పులుల సంరక్షణ పేరిట భక్తులకు ఆంక్షలు విధిస్తూ అనుమతి నిరాకరిస్తున్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా దైవ దర్శనానికి అనుమతినిస్తూ ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏజెంట్లు కష్టపడి పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యం

### - యాఫీ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఎస్.బి. శ్రీనివాసచారి




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతి ఏజెంటు కష్టపడి పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమని లియాఫీ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఎస్.బి. శ్రీనివాసచారి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మంగళవారం ఎల్ఐసి ఏజెంట్ల సర్వసభ్య సమావేశంలో ఎస్బి శ్రీనివాసచారి మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల గ్రూప్ ఇన్సూరెన్స్ 50 వేల నుండి 15 లక్షల వరకు తీసుకువచ్చిన ఘనత లియాఫీదే అన్నారు. లియాఫీలో సంవత్సరానికి 500 రూపాయలు కడితే 25 వేల ఇన్సూరెన్స్ ఉంటుందని అది కేవలం లియాఫీలో సభ్యత్వం తీసుకున్న వారికి ఉంటుందన్నారు. ఇటువంటి సౌకర్యం ఎక్కడా లేదని ఒక్క లియాఫీలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ డివిజనల్, జోనల్ ఆల్ ఇండియా నాయకులు గద్వాలఆఫీస్ లియాఫీ అధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రజాక్ ,ప్రధాన కార్యదర్శి బాబా ఉస్మాన్ అలీ,కోశాధికారి మురళీకృష్ణ,శ్రీనివాసరెడ్డి, ఉప్పేర్ వెంకటేష్,అల్లాపాడు వెంకటేష్, పెద్ద ఇస్మాయిల్, రాఘవ గౌడ్, బి. శ్రీనివాసరెడ్డి, చారి ఏజెంట్లు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట





**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచేందుకు అమ్మ మాట అంగన్వాడి బాట నినాదంతో చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు కలిసి ర్యాలీ నిర్వహించారు చిన్నారుల సంఖ్యను పెంచేందుకు అంగన్వాడీ టీచర్స్ ఇంటింటికి తిరుగుతూ ఎక్కడైతే చిన్నారులు ఉన్నారో వారిని అంగన్వాడీలో చేర్పించాలని వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరమ్మ రజియా వజ్రమ్మ జయమ్మ పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన టీచర్ ను సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అనురాధకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ హిందీ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందింది. హిందీ విభాగం డైరెక్టర్ డాక్టర్ మాయదేవి, డాక్టర్ విజయ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టాను పొందగా మంగళవారం మఖ్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో డాక్టరేట్ పొందిన అనురాధ హేమసుందర్ ను మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి శాలువాతో సన్మానించారు. మఖ్తల్ పట్టణానికి చెందిన వారికి డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం అనిల్ గౌడ్, పీఆర్టీయూ నాయకులు ఎల్లప్ప టీచర్, తిరుపతి,లక్ష్మారెడ్డి, రమేష్ కుమార్ గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు కూలిపోయిన బాధితురాలికి నిత్యవసర సరుకులు అందజేసిన గూడూషా



**మదనాపురం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో కొన్నూర్ గ్రామంలో చెట్టు కింది అలివేల ఇల్లు వర్షానికి కూలిపోయింది. విషయం తెలుసుకున్న గూడూషా వెంటనే తన సొంత ఖర్చులతో పది వేలు విలువ గల నిత్య అవసర సరుకులు బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల శ్రీనువాసులు, మురళీ, కుర్మన్న, బాల్మీయ్య, ఆశన్న,మొగిలిన్న, పుట్ట మొగిలిన్న, చాంద్ పాషా, ఖాజా,దాసరి కొడన్న, చెట్టు కింది అంజన్న, వడ్డే మన్యం, శ్రీరాములు, వెంకటన్న,గోవర్ధన్ రెడ్డి గ్రామపెద్దలు పాల్గొన్నారు. నిత్యవసర సరుకులు అందజేసిన గూడూషా కు ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గొంతులో మాంసం : ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి గొంతులో మాంసం ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొనిగారి రాజు(35) మంగళవారం మధ్యాహ్నం భోజనం చేస్తుండగా మాంసం ముక్క గొంతులో ఇరుక్కుకోగా వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో నాగర్కర్నూల్ జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపినట్లు తెలిపారు. మృతుడు రాజుకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## కుక్కల దాడిలో 60 గొర్రె పిల్లలు మృతి



**చిన్నంబావి మేజర్న్యూస్:** కుక్కలదాడిలో 60 గొర్రె పిల్ల మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని మియాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా మియాపూరం గ్రామానికి చెందిన జింకల బీరయ్య, నడిపి అల్లోజీ, బిచ్చన్న, చిన్న బీరయ్య యజమానిలకు చెందిన 60 గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మృతిచెందగా దాదాపు రూ. 3.60 నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. గొర్రెలను మేత కోసం అడవికి తీసుకెళ్లగా పిల్లలను మంద దగ్గరనే ఉంచగా కుక్కలు దాడి చేసి చంపినట్లు బాధితులు తెలిపారు. గొర్రె పిల్లలు మృతి చెందడంతో బాదిత కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## బస్సు, ద్విచక్రవాహనం ఢీ

### - యువకుడికి తీవ్ర గాయాలు, చికిత్స పొందుతూ మృతి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని రుద్రారం గ్రామ సమీపంలో ఉన్న గద్ద గుండు దగ్గర నవాబ్ పేట మండల కేంద్రము నుండి వస్తున్న బస్సు ద్విచక్ర వాహనం ఢీకొని నవాబ్ పేటకు చెందిన ఈసూరి యాదగిరి (23) తీవ్ర గాయాలతో ప్రాణాపాయస్థి తిలో ఉన్న సమయంలో వాహనదారులు వెంటనే స్పందిం చి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే ఎస్సై విక్రమ్ అక్కడకు చేరుకుని తీవ్ర గాయాలతో ప్రాణాపాయస్థితిలో ఉన్న యాదగిరి నుంచి అంబులెన్స్ లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ యువకుడు యాదగిరి మృతి చెందిన విషయం పై అతని తమ్ముడు ఈ సూరి వెంకటేష్ తన తమ్ముడు చావుకు కారణమైన బస్సు డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు అని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

# అట్టహాసంగా పాలెం డిగ్రీ కళాశాల అటానమస్ విజయోత్సవ సభ

### - విజయాలు క్రమశిక్షణకు తార్కాణం

### - డి.కరుణసాగర్, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ఉస్మానియా యూనివర్సిటీ




**బిజినపల్లి మేజర్ న్యూస్ :** విజయాలు క్రమశిక్షణకు తార్కానమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డి కర్ణ సాగర్ అన్నారు మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 10న యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి) అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదాను ప్రకటించిన సందర్భంగా మంగళవారంకళాశాలలో విజయోత్సవ సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కర్ణ సాగర్ మాట్లాడుతూ కళాశాల నివేదిక తెలుపుతూ నాగర్ కర్నూలు జిల్లాలో ఏకైక అటానమస్ హోదా పొందిన కళాశాల గా ఒక ప్రత్యేకమైన అరుదైన విద్యాసంస్థగా 2024 -29 వరకు ఐదేళ్ల పాటు అటానమస్ హోదా కొనసాగుతుందని అన్నారు విద్యార్థులు తరగతి గదిలో పాఠాలు శ్రద్ధగా విని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ విద్యారాణి మాట్లాడుతూ కళాశాలలో అందరి సహకారంతో అటానమస్ అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు ఈ అవకాశం నాగర్కర్నూలు జిల్లా విద్యార్థులు ఉపయోగించుకోవాలని అందుకు సహకరించిన ప్రో. మనీష్ జోషి, సెక్రటరీ, యుజిసి, త్వరలో రూ. 5.35 కోట్లతో గర్ల్స్ హాస్టల్ నిర్మాణం జరుగుతుందని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, తెలంగాణ శ్రీ దేవసేన ఐఏఎస్ హామీ ఇచ్చినందున వారికి మరియు జాయింట్ డైరెక్టర్ లు ప్రో. యాదగిరి మరియు ప్రో. రాజేందర్ సింగ్ అందుకు సహకరించిన సిబ్బంది, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థుల వల్లే ఇది సాధ్యమయ్యిందని ధన్యవాదాలు తెలిపారు ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని, అందుకు నిరంతరం కృషి చేస్తామని, ఈ సమిష్టి విజయం పాలెం సుబ్బయ్య కుఅంకితమని పేర్కొన్నారు అనంతరం కళాశాల బృందం ను ప్రొఫెసర్ కరుణ సాగర్ చేతుల మీదుగా శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని పాలెం పూర్వ విద్యార్థుల సేవ సమితి మరియు పాలెం పూర్వ విద్యార్థుల సంఘం తరపున ప్రెసిడెంట్ శ్రీ బుద్దయ్య మరియు బృందం సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పి. శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు, గాడి సురేందర్, మల్లికార్జున్, శారద టీచరు తదితర పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు ఎన్నికలు నిర్వహించాలి

### - ఉప్పల్ బగాయత్ లో కేటాయించిన 5 ఎకరాల స్థలం అభివృద్ధి ట్రస్ట్ ద్వారా కాకుండా మహాసభ ద్వారా జరగాలి

### - రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైలం మల్లికార్జున సత్రం అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యామ్ సుందర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కు గత తొమ్మిది ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించడం లేదని తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైలం మల్లికార్జున సత్రం అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యామ్ సుందర్ డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య హాస్టల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య మహాసభ బై లా ప్రకారం ప్రతి రెండు ఏళ్లకు ఎన్నికలు నిర్వహించాలని ఉందని, కానీ గత తొమ్మిదేళ్లుగా ఏకపక్ష నిర్ణయంతోనే ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఒకే వ్యక్తి కొనసాగుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ బాగాయత్ లో ఆర్యవైశ్య మహాసభకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలానికి సంబంధించి అభివృద్ధి బాధ్యతలు పూర్తిగా మహాసభ ద్వారా జరగాలని డిమాండ్ చేశారు. అలాకాకుండా ట్రస్ట్ కు అప్పగిస్తే పేద ఆర్యవైశ్య బిడ్డలకు అన్యాయం జరుగుతుందని, రాష్ట్రంలోని ప్రతి పేద ఆర్యవైశ్య బిడ్డలకు న్యాయం జరగాలంటే మహాసభ ద్వారా అభివృద్ధి జరిగే విధంగా చూడాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా మహాసభ నియమ, నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పాలాది రామ్మోహన్, నాగర్ కర్నూల్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నారాయణపేట శంకు ఉమేష్, వనపర్తి కల్వరాజు, గద్వాల మేడిశెట్టి బాలస్వామి, రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర అవొపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్,చంద్రకుమార్, బీమా ప్రభాకర్, సాయి కిషోర్, ఉమ్మడి జిల్లా అధ్యక్ష,చక్రధర్ గుప్తా, వెంకటేశ్వర్లు, ఏదిరే ప్రమోద్, సుజేంద్ర శెట్టి, బల్సా శ్రీరాములు, కల్మిచ్చల రమేష్, రామ్మోహన్,బాణాల సునీల్ కుమార్, శ్రీధర్, సురేష్, జీలకంత రవికుమార్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సంభవించే వ్యాధులకు మెరుగైన వైద్యం అందించాలి : బీరెల్లి దానయ్య




**గద్వాల మేజర్న్యూస్:** బహుజన సేన జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగు, జలుబు, దగ్గు, కలరా, అతి సార మొదలగు వ్యాధులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కోరారు. రోగుల పట్ల పై నిర్లక్ష్యం వాయించే ప్రభుత్వ, ప్రైవేటు ( హాస్పిటల్స్) వైద్యులపై చర్యలు తీసుకోవాలని అని అన్నారు. జిల్లా కేంద్రం మరియు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్లు సరైన సమయానికి రావట్లేదని వివిధ గ్రామాల ప్రజలు మాకు తెలిపారని మండలం కేంద్రంలో ఉన్న వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అని జిల్లాలో ఉన్న వివిధ డయాగ్నొస్టిక్ సెంటర్ అధిక ధరలు వసూలు చేస్తున్నారు తెలిపారు. డయాగ్నొస్టిక్ సెంటర్ బయట ధరల పట్టిక బోర్డు ఉన్న ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియజేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. తిమ్మన్నా రమేష్, బీచుపల్లి, అశోక్, రాముడు,సాయి తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ నిర్వాహకులు ఖచ్చితమైన డాటాని నమోదు చేయాలి



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం లోని మూడు మీసేవ సెంటర్లను మంగళవారం ఇడిఎం శివ తనిఖీ చేయండం జరిగింది. అనంతరం తాసిల్దార్ ఆఫీసులో మీటింగ్ కండక్ట్ చేసి మీసేవలో చేసే ప్రతి పెమెంట్ ని క్యూ ఆర్ కోడ్ ద్వారా చేయాలనీ, అలాగే ప్రతి అప్లికేషన్ కి సంబంధించిన డాక్యుమెంట్లు తప్పనిసరిగా స్కాన్ చేయాలనీ సూచించడం జరిగింది.నిర్దేశించిన రుసుముకంటే ఎక్కువగా వసూలు చేసిన మీసేవ వారిపై చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. ఎమ్మార్వో మాట్లాడుతూ ధరణి రిజిస్ట్రేషన్ లలో తప్పులు జరగకుండా చూడాలని ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలన్నారు మరియు ఆర్ ఐ శంషీర్, డీఎం సుధాకర్ మరియు ఎర్రవల్లి మండల మీసేవ నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

## నేడు బిజినపల్లివెంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వడ్డేమాన్ రోడ్ లో గల శ్రీశ్రీశ్రీ ఆనందగిరి గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని బుధవారం నాడు ఆలయంలో వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచ్చరణాల మధ్య ఉదయం10 గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణ యజ్ఞము, 11గంటలకు సామూహిక శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు సామూహికంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ ఏడుదొడ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.పూజల అనంతరం వివిధ గ్రామాల భజన మండలి వారిచే ప్రత్యేక భజనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొన్న భక్తులందరికీ వేద ఆశీర్వచనం తో పాటు తీర్థప్రసాదాలు వితరణ, అల్పాహార వసతి ఏర్పాటు ఉందని అన్నారు. ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షలు పొందాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848110081లో సంప్రదించాలన్నారు.

## రోడ్లపై మురుగునీరు



**కృష్ణ మేజర్ న్యూస్ :** గ్రామలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న గ్రామస్తులు, మండల పరిధిలోని కున్సి గ్రామంలో వర్షాలకు రోడ్లపై నీరు చేరడంతో పాదచారులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వర్షపు నీరు నిల్వ మురుగుతో దుర్వాసున వేదజలుతూ రోగాల బారిన పడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారి ,కిరాణ షాపులకు,పాఠశాల కు సమీపంలో ఉండటంతో రోడ్డు పై నీరు నీల్వతో అటు షాపు యజమానులకు , విద్యార్థులకు, పాఠశాల సిబ్బంది కి రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు ఆరోపిస్తున్నారు. కావున అధికారులు స్పందించి రోడ్లపై నిలిచిన నీటిని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు శ్రీ కురుమూర్తిస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** పేదల తిరుపతికి పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాలు బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి సోమవారం తెలిపారు.ఆషాడ మాసం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆషాడశుద్ధ ఏకాదశి రోజున లక్ష పుష్పార్చన తోపాటు అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ లక్ష పుష్పార్చన లో పాల్గొనాల్సిన భక్తులు రూ.151 రుసుము చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## బాధితులకు మొబైల్ ఫోన్ల అందజేత




**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలోని వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సాయంతో కనుగొని మంగళవారం బాధితులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బండ్రవల్లి చెందిన బాలకృష్ణ, దమ్మగ్నాపూర్ కు చెందిన రామాచారి, ఉంద్యాల చెందిన మహేందర్ లు తమ సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్నారు. దాంతో చిన్నచింతకుంట పోలీసులకు ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేశారు. టెక్నాలజీ ఆధారంగా సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని బాధితులకు ఎస్ఐ ఆర్. శేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా.. చోరీకి గురైనా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరుచాలని సూచించారు.

## పారదర్శకంగా ఉద్యోగుల బదిలీ ప్రక్రియను చేపట్టాలి

### -స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్.





**నారాయణ పేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌తో కలిసి ఆయన జిల్లాస్థాయి ప్రభుత్వ కార్యాలయాలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు, ఖాళీల వివరాలు, బదిలీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు నాలుగేళ్ల పాటు ఒకే చోట పనిచేస్తున్నట్లయితే వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలని ఆదేశించారు. రెండేళ్లకు పైబడి విధులు నిర్వహిస్తున్న వారికి బదిలీ ఆప్షన్ ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలోని డి ఆర్ డి ఏ, జిల్లా పరిషత్, సాంఘిక సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, విద్యాశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఆసుపత్రి, రెవిన్యూ శాఖ, సర్వే ల్యాండ్ శాఖలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న వారు, భర్తీ చేయాల్సిన ఖాళీ పోస్టులు, బదిలీ పై వెళ్లే ఉద్యోగుల వివరాలను ఆయా శాఖల జిల్లా అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. డిఎం సివిల్ సప్లై, నీటి పారుదల శాఖ, ఎస్సీ కార్పొరేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, సబ్ రిజిస్టర్, జిల్లా ట్రెజరీ, పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు సమీక్షకు హాజరు కాకపోవడంపై అదనపు కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సమీక్షకు హాజరుకాని ఆయా శాఖల జిల్లా అధికారుల నుంచి క్యాడర్ స్ట్రెంత్ వివరాల నివేదికను తెప్పించాలని కలెక్టరేట్ ఏవో నర్సింగరావు కు ఆయన సూచించారు. జోనల్, మల్టీ జోనల్ ల పరిధిలోకి వచ్చే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీవో నెంబర్ 80 ప్రకారం బదిలీలు, ఆప్షన్ల కు సంబంధించి కౌన్సిలింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కృష్ణమాచారి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సుదర్శన్, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో పావని, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, ఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక రుగ్మతల నిర్మూలన ఇంటి నుంచే మొదలు పెట్టాలి




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు యూనివర్సిటీలో లైబ్రరీ ఆడిటోరియం యందు ప్రవాహ ఆర్గనైజేషన్ – సోషల్ వర్క్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన సామాజిక రుగ్మతల మీద అవగాహన కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఆడపిల్లల పై వివక్ష తగదని, ఆడపిల్ల స్వేచ్ఛగా పనిచేసుకునే వాతావరణం కల్పించాలని, భ్రూణ హత్యలు నిర్మూలించాలని, కాలేజీల్లో వర్కింగ్ ప్లేస్ లలో మహిళల పైన జరిగే లైంగిక దాడులను అరికట్టాలని,ప్రవాహ్ ఆర్గనైజేషన్ వాళ్లు ఇలాంటి ఓపెన్ చర్చల ద్వారా విద్యార్థులలో ఆలోచనాశక్తి పెంపొందుతుందని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని, తద్వారా ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తారని, ఇటీవల ఎనిమిది సంవత్సరాల అమ్మాయిని క్రూర మృగాలు అత్యాచారం చేయడం క్షమించరాదని, ఇలాంటి సంఘటనను ప్రణాళిక కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా సోషల్ వర్క్ విద్యార్థులు అందరూ కూడా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, సాంఘిక రుగ్మతలను నిర్మూలించాలంటే మన ఇంటి నుంచి మొదలు పెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులు నాటికల ద్వారా పాటల ద్వారా విద్యార్థులపై బాలికలపై జరిగే నిత్య అకృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్ మాట్లాడుతూ, సామాజిక రుగ్మతలను రూపుమాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరులంపైన ఉందని అన్నారు. కన్వీనర్డాక్టర్ బండి పర్వతాలు, కో కన్వీనర్స్ గాలన్న, మాధురి మోహన్, డాక్టర్ చంద్రశేఖర్, పిఆర్ఓ డాక్టర్ ఎస్ రవికుమార్, వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతులు లేని దా ఐకాన్ పబ్లిక్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలి

### - పిడిఎస్‌యు, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కుట్ర గేటు వద్ద ఉన్న అనుమతులు లేని దా ఐకాన్ పబ్లిక్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం రెవెన్యూ డివిజన్ పరిధిలోని వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద ఉన్న శాస్త్ర ఇంటర్నేషనల్ స్కూల్ పేరు మీద అనుమతి ఉంటే ది ఐకాన్ పబ్లిక్ స్కూల్ అని బోర్డు పెట్టుకుందని స్కూల్ నడిపిస్తున్నారని పిడిఎస్ యు, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద గల స్కూలుకు శాస్త్ర ఇంటర్నేషనల్ స్కూల్ పేరుమీద అనుమతి ఉందని. స్కూల్ బస్సులకు శాస్త్ర స్కూల్ అనే పేరు పెట్టుకుని నడిపిస్తున్నారని తెలిపారు, ది ఐకాన్ పబ్లిక్ స్కూల్ అనుమతి రాలేదని, కానీ యాజమాన్యం ది ఐకాన్ పబ్లిక్ స్కూల్ అని ప్రచారం చేసుకొని స్కూలు బోర్డు పెట్టుకొని వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు, మండల విద్యాశాఖ అధికారి స్కూల్ పైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో డిఇఓ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించార, ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు రాహుల్, పిడిఎస్ యు నాయకులు మల్లేష్, నితిన్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సరఫరా పిడిఎఫ్ బియ్యం పట్టివేత



**ధన్వాడ మేజర్ న్యూస్** ధన్వాడ మండలంలోని కొత్త తాండ గ్రామంలో మాగనూరు మండలానికి చెందిన సామెల్ తండ్రి పేరు డేవిడ్ అను వ్యక్తి ప్రభుత్వ సరఫరా పిడిఎస్ బియ్యంను సేకరించి అధిక ధరకు అమ్ముకోవడం కొరకై కొత్తతండా మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుండి 21 సంచులు అందాజుగా 8.18 క్వింటాళ్ల బియ్యం వీటి విలువ సుమారు 8,180/- కలదు ఇట్టి విషయంలో ధన్వాడ ఎన్ఫోర్స్మెంట్ ఆర్ ఐ పుట్టకాలప్ప ఫిర్యాదు మేరకు ఎస్సై ధన్వాడ వి రమేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది.

## వనపర్తి చరిత్రలో కీర్తి కిరీటం

- ముఖ్యమంత్రి చదివిన పాఠశాలకు మహర్దశ
- మరో రాజప్రసాదంగా మారనున్న వనపర్తి బాలుర ఉన్నత పాఠశాల
- 160కోట్లతో నూతన నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించిముఖ్యమంత్రికి అందజేసిన ఎమ్మెల్యే
- సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యాభ్యాసం చేసిన వనపర్తి పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాల వనపర్తి చరిత్రలో మరో కలికితురా యిగా నిలవనుంది. పాఠశాలను అధునాతన హంగులతో పూర్తి సౌకర్యాలతో నిర్మాణాలకు, అనుసంధాన వ్యాపార సముదాయాల ఏర్పాటుకు రూ .160 కోట్లు అవసరం ఉన్నట్లు గుర్తించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అందుకు కావాల్సిన ప్రతిపాదనలను రూపొందించి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. వనపర్తి అభివృద్ధిపై నిరంతరాయంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యేను అభినందిస్తూ అధునాతన హంగులతో పాఠశాలను ఏర్పాటు చేసేందుకు రూపొందించిన 160 కోట్ల రూపాయల ప్రతిపాదనను ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఫ్యూజ్ బాక్స్ వైర్లు చిన్న పిల్లలకు చేతికి అందేవిధంగా ఉండడంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాం దోళన చెందుతున్నారు. నిత్యం ప్రజలు చిన్నపిల్లలు కాలనీల రోడ్డు పక్కనే తిరుగుతున్న ప్రదేశాలలో నిర్లక్ష్యంతో విధ్యుత్ ఫీజ్ బాక్స్ లు రక్షణ కవచలు లేకుండా తెరిచి ఉండడం ఆపై వర్షాకాలం పడుతున్న వర్షాల వల్ల నిరంతరం విద్యుత్ సరఫరా ఉంటున్న సమయంలో మనుషులకు, వర్షాలకు ఏపుగా పెరిగిన గట్టి మేయడానికి వెళ్ళే పశువులకు విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి అధికారులు వెంటనే పట్టణంలో ఉన్న ప్రతి కాలనీలోని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ప్రమాదాలు జరగకుండా రక్షణ కంచేలను ఏర్పాటు చేయాలని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బండరాయి తొలగింపుతో వేలాది ఎకరాలు సస్యశ్యామలం

### - లెఫ్ట్‌లో లెవెల్ కెనాల్ నీటి విడుదల - పరిశీలించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్‌న్యూస్ :** దశాబ్దాల నుంచి పెండింగ్‌లో ఉన్న సంగంబండ రిజర్వాయర్ లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ కింద దాదాపు నాలుగు వందల మీటర్ల బండరాయి తొలగింపుతో మక్తల్, మాగనూరు మండలాల పరిధిలో దాదాపు ఏడు వేల ఎకరాలకు పైగా సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నా రు. మంగళవారం సంగంబండ రిజర్వాయర్ వద్ద లెఫ్ట్‌లో లెవెల్ కెనాల్ నుంచి గ్రావిటీ ద్వారా విడుదల అవుతున్న సాగునీటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ మండలంలోని గుర్లపల్లి, దాసర్ దొడ్డి వనయకుంట, తిర్లాపురం, చందాపూర్, మాగనూరు మండలంలోని పెగడబండ, ఓబ్లాపూర్, పర్మాన్ దొడ్డి, వడ్వాట్ గ్రామాల పరిధిలో దాదాపు ఏడు వేల ఎకరాలకు పైగా సాగునీరు అందుతుందని తెలిపారు. దాదాపు ఇరవై సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉండగా... తాను ఎమ్మెల్యేగా గెలిచిన పదెనిమిది రోజుల్లోనే బండరాయి సమస్యకు పరిష్కారం తీసుకువచ్చానని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, పుష్కలంగా పంటలు పండేలా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని అన్నారు. ఈకార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, కట్టా సురేష్ గుప్తా, గణేశ్ కుమార్, బోయ రవికుమార్, ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, కావలి తాయప్ప, కేశవరెడ్డి, నాగరాజు, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట్రాములు, ఓబ్లేశ్, కల్లూరి రవి కుమార్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రజల సౌకర్యం కోసం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం నాగర్ కర్నూల్ నుండి వయా తూడుకుర్తి మీదుగా వనపర్తి వెళ్లే విధంగా ఏర్పాటు చేసిన బస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేక రూట్లలో బస్సులను రద్దు చేయడం జరిగిందని వాటి వివరాలు తెలుసుకొని ప్రతి గ్రామానికి మళ్లీ బస్సు సౌకర్యం కల్పించే విధంగా అధికారులతో చర్చించడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా 2250 బస్సులను కొత్తగా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. డిపో పరిధిలో ఎన్ని కొత్త బస్సులు కావాలో అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు.

## నయ వంచకుడికి నాయకుడి అండ దండలు

### - ప్రేమ పేరుతో యువతిని వంచించిన యువకుడు

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కాకర్జాల గ్రామానికి ఓ యువతిని వంచించి యువకుడు పెళ్లి చేసుకుంటానని శారీరకంగా మానసికంగా యువతిని దోచుకున్నాడు. ఆ యువతికి యువకుడు రెండుసార్లు అబార్షన్ చేయించి మోసం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాడు .అతడిని కాపాడేందుకు ఓ రాజకీయ పార్టీ నేత యత్నం నేత వత్తిడితో నిందితుడిపై చర్యలకు పోలీసుల వెనుకంజ వేస్తున్నారు అని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గతంలో వంచకుడితో పెళ్లి చేస్తామని హామీ ఇచ్చిన నేత. కానీ ఆనేతనే జోక్యం పెరగడంతో వెనక్కి తగ్గిన పోలీసుల నుండి న్యాయం జరగకపోవడంతో బిక్కు బిక్కు మంటూ ఇంట్లోనే కుమిలిపోతుంది.కాకర్జాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన నయవంచన ఉదంతం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించినట్లు తెలుస్తోంది.వంచనకు గురైన దళిత మహిళకు న్యాయం చేయాలని బంధువుల,దళిత సంఘాలు వినతిపత్రం ఇచ్చారు.ఇకనైనా ఆ యువతికి న్యాయం జరిగేలా చూడాలని బందువుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సై విక్రమ్‌ను వివరణ కోరగా కాకర్జాల గ్రామానికి చెందిన యువతి ప్రేమ వ్యవహారం గురించి తమ దృష్టికి రాలేదని ఆయన అన్నారు.ఒకవేళ వస్తే యువతికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఆర్టీసీ బస్సులో చోరీ - 36 లక్షల మాయం - పోలీసులకు ఫిర్యాదు








**జడ్చర్ల మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నుండి కడప కు వెళ్తున్న పికెట్ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ ఆర్టిసి బస్సులో రూ.36 లక్షలు చోరీకి గురైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం వెలుగు చూసింది. బాధితుడు దామోదర్ జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి కథనం ప్రకారం హైదరాబాద్ ప్రాంతానికి చెందిన దామోదర్ అనే ట్రాన్స్కో ఉద్యోగి కర్నూలులో ఉన్న తన చెల్లెలికి ఇవ్వడానికి తన పిఎఫ్, సేవింగ్స్ డబ్బులు మొత్తం రూ.38 లక్షలు డ్రా చేసుకొని బ్యాగులో పెట్టుకొని హైదరాబాదులో నుండి కడపకు ఆర్టీసీ బస్సులో బయలుదేరాడు. ఆ బస్సు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల బస్టాండ్‌కు చేరుకోగానే అల్పాహారం కోసం 10నిమిషాలు ఆగుతుందని చెప్పి డ్రైవర్ దిగిపోతుండగా అంతలోనే బాధితుడు దామోదర్ తన బ్యాగును చెక్ చేసుకుని బ్యాగులో ఉన్న మొత్తం రూ.38 లక్షలలో 2 లక్షలు మాత్రమే బ్యాగులో ఉండటం గమనించాడు. మిగిలిన రూ.36 లక్షలు గుర్తు తెలియని దుండగులు అపహరించినట్టు గుర్తించాడు. దీంతో బాధితుడు దామోదర్ జడ్చర్ల పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదిలా ఉండగా బ్యాగులో ఉన్న డబ్బు చోరీకి గురైందని బాధితుడు తెలిపే సమయానికే ఇద్దరు వ్యక్తులు బస్సు నుండి దిగిపోయారని బస్సు డ్రైవర్ నరసింహారెడ్డి పోలీసుల విచారణలో తెలిపారు. దీంతో జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి బాధితుడి ఫిర్యాదు మేరకు చోరీకి గురైన బస్సులో సిసి పుటేజులను పరిశీలించి బస్సులో ప్రయాణించిన వారి వివరాలను సేకరించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి సంబంధిత ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బస్సులలో ఇప్పటివరకు జరిగిన పలు దొంగతనాల్లో జడ్చర్ల బస్టాండును కేంద్రంగా చేసుకొని జరిగిన చోరీలే ఎక్కువగా ఉండటం గమనార్హం.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :

హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757